నీ నాలుక అల్లాహ్ యొక్క స్మరణతో తడిగా (సజీవంగా) ఉండేలా చూసుకో

అబ్దుల్లాహ్ ఇబ్నె బుస్ర్ రదియల్లాహు అన్హు నుండి ఉల్లేఖించబడినది, అతను ఇలా అన్నారు: "ఒక వ్యక్తి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి, ఇలా అన్నాడు:
'ఓ అల్లాహ్ యొక్క ప్రవక్తా! ఇస్లాం యొక్క నియమాలు మాకు చాలా ఎక్కువగా ఉన్నాయి. కాబట్టి మేము గట్టిగా పట్టుకోగలిగే ఒక సంక్షిప్త మార్గాన్ని తెలియజేయండి.' అప్పుడు ఆయన ఇలా అన్నారు:" "నీ నాలుక అల్లాహ్ యొక్క స్మరణతో తడిగా (సజీవంగా) ఉండేలా చూసుకో." ముఆద్ ఇబ్నె జబల్ రదియల్లాహు అన్హు నుండి ఉల్లేఖించబడిన మరొక హదీథులో ఇలా ఉంది:
"నేను అల్లాహ్ యొక్క ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి చివరిగా వేరు అయినప్పుడు, నేను ఇలా అడిగాను: 'ఏ పని ఉత్తమమైనది మరియు అల్లాహ్ కు అత్యంత దగ్గరగా ఉంటుంది?' అప్పుడు ఆయన ఇలా అన్నారు: 'నీవు మరణించేటప్పుడు నీ నాలుక అల్లాహ్ యొక్క స్మరణతో తడిగా ఉండడం.'"
[ప్రామాణికమైన హదీథు] [అహ్మద్, అత్తిర్మిదీ, ఇబ్న్ మాజహ్ మరియు ఇబ్న్ హిబ్బాన్ నమోదు చేసినారు:]

ఒక వ్యక్తి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి తన శారీరక బలహీనత కారణంగా స్వచ్ఛంద ఆరాధనలు ఆచరించుట తనపై భారంగా మారిందని మొర పెట్టుకున్నాడు. తరువాత అతడు తాను అంటి పెట్టుకుని ఉండగలిగేలా, తద్వారా తనకు గొప్ప ప్రతిఫలం లభించేలా తనకు ఏదైనా ఒక తేలిక ఆచరణను బోధించమని అర్థించాడు. కనుక ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం అతనికి అన్ని సమయాలలో, మరియు అన్ని పరిస్థితులలో నిరంతరం సర్వోన్నతుడైన అల్లాహ్ ‘తస్బీహ్’ అంటే - (సుబ్’హానల్లాహ్ – అల్లాహ్ పరమ పవిత్రుడు); ‘తమ్’హీద్’ (అల్’ హందులిల్లాహ్ – స్తోత్రములన్నీ కేవలం అల్లాహ్ కొరకే); ‘ఇస్తిగ్’ఫార్’ (అస్తగ్’ఫిరుల్లాహ్ – ఓ అల్లాహ్ నన్ను క్షమించు); ‘దుఆ’ చేయుట; మరియు మొరపెట్టుకొనుట - ఈ విధంగా అల్లాహ్’ను కీర్తించడం, ప్రశంసించడం; క్షమాపణ కోరడం, ప్రార్థించడం మొదలైన వాటి ద్వారా తన నాలుకను నిరంతరం తాజాగా మరియు చురుకుగా ఉంచుకోమని సలహా ఇచ్చినారు.

https://sunnah.global/hadeeth/te/show/66541